



శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 10


# ఎన్నికల ప్రక్రియలో ఈవిఎంల భద్రత కీలకం

## జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం ల భద్రత ఎంతో కీలకమని కలెక్టర్ బాధావర్ సంతోష్ అన్నారు. గురువారం ఈవీఎం లు భద్రపరిచిన గోదాం ను కలెక్టర్ విస్తృతంగా తనిఖీచేసి ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని అన్నారు. గోదాం లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల పనితీరును, యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థలను సమీక్షించి సాంకేతిక సిబ్బందితో మాట్లాడి యంత్రాల నిర్వహణ విధానం, రికార్డు నిర్వహణ,రోజువారీ పర్యవేక్షణ వివరాలను తెలుసుకున్నారు. ప్రతి నెలా ఈవీఎంలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేస్తున్నాయా అని నిర్ధారించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు.

# పేద విద్యార్థుల వైద్య విద్య కలను సహకారం చేసిన ఘనత కేసీఆర్ దే..

తెలంగాణ రాష్ట్రంలో జిల్లా కొక్క మెడికల్ కాలేజ్ ను నేను మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించడం గర్వంగా ఉంది.

సామాన్యులకు సైతం చేరువైన ఎంబిబిఎస్ సీట్ల

అధికారం ఉన్నా లేకున్నా ప్రజాఅభిమానం మిన్న

నేడు కేసీఆర్ ను తలుచుకొని లబ్ధిదారులు లేడు

వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన ప్రియా ఏంజెల్ ను ప్రత్యేకంగా అభినందించిన మాజీ ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి..



# బాదేపల్లి జడ్పీ హైస్కూల్ శతజయంతి ఉత్సవాలపై నీలి నీడలు

మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి జడ్పీ హైస్కూల్ శతజయంతి ఉత్సవాలపై నీలి నీడలు నెలకొన్నాయి. ఈ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 27 నుండి 29 వరకు ఘనంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని పూర్వ విద్యార్థుల సంఘం స్థానిక నేతల పూర్తి సహకారంతో భారీగా సన్నాహాలు చేస్తోంది.



# జడ్.పి.టి.సి - ఎం.పి.టి.సి స్థానిక సంస్థల మొదటి దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మొదటి దశ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. 8 జెడ్పిటిసి, 89 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం భూత్పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జడ్పిటిసి ఎన్నిక, అన్న సాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం క్లస్టర్ లో ఎం.పి.టి.సి ఎన్నిక నామినేషన్ల ప్రక్రియను, జడ్చర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జడ్.పి.టి. సి.ఎన్నిక, కొడుగల్ గ్రామ పంచాయతీ క్లస్టర్ లో ఎం.పి.టి.సి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు ఈనెల 9 నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది.



12న నామినేషన్లు పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత ఎన్నికలు ఈ నెల 23న పోలింగ్, నవంబర్ 11న కౌంటింగ్ జరగనుంది. మండల పరిషత్ కార్యాలయంలో జడ్.పి. టి .సి ఎన్నిక నామినేషన్ల స్వీకరణ, క్లస్టర్ అన్న సాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో ఎం.పి.టి. సి నామినేషన్ల స్వీకరణ పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. అదేవిదంగా జడ్చర్ల మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ ఎన్నిక, కొడుగల్ గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ లో ఎంపీటీసీ నామినేషన్ స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించారు.

# శ్రీశైలం నిర్వాసిత ఉద్యోగుల పరిష్కార దిశగా అడుగులు కొల్లాపూర్ మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి

**జటప్రోల్ గ్రామంలో మాసం బాబా దర్గా ను 98 జీఓ శ్రీశైలం నిర్వాసితులు దర్శించుకున్నారు**

**మాసు బాబా సమాధి వద్ద మాలిజ తో అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు నిర్వాసితులు**



**చిన్నంబావి, మండలం అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామంలోని ప్రసిద్ధ మాసు బాబా దర్గా ప్రాంగణంలో గురువారం శ్రీశైలం నీటి ముంపు బాధితులు (నిర్వాసితులు) భారీ స్థాయిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 67 గ్రామాల నిర్వాసితులు పాల్గొని, మాసు బాబాకు మొక్కులు చెల్లించి బాబా దీవెనలు పొందారు. సుమారు 400 నుండి 500 మంది నిర్వాసితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాసితుల ఆహ్వానం మేరకు కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్ర రెడ్డి కార్యక్రమానికి విచ్చేసి పాల్గొన్నారు. నిర్వాసితులు ఆయనను శాలువా కప్పి సన్మానించగా, పూల బొకే అందజేశారు.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, “35 సంవత్సరాలుగా పోరాడుతున్న శ్రీశైలం నిర్వాసితుల సమస్యలు త్వరలోనే పరిష్కారం దిశగా అవుతాయన్నారు. నిర్వాసితుల ఆహ్వానం మేరకు జటప్రోల్ గ్రామంలోని మాసు బాబా దర్గా వద్ద మొక్కులు చెల్లించుకోవడం అత్యంత శుభదాయకమైన కార్యక్రమం. బాబా దీవెనలతో నిర్వాసితుల సంకల్పం నెరవేరుతుందని నమ్ముతున్నాను” అని అన్నారు.ఆయన మాట్లాడుతూ, “గత రెండు నెలల క్రితం జటప్రోల్ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు శ్రీశైలం నిర్వాసితుల సమస్యపై స్పష్టంగా స్పందించారు. వారి ఆదేశాల మేరకు గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల కలెక్టర్లు నిర్వాసితుల జాబితాలను పరిశీలించారు.ప్రభుత్వం రూపొందించిన లిస్టులోని 2000 మంది నిర్వాసితులలో ఎవరెవరు మరణించారు, ఎవరు వయస్సు పరిమితి కారణంగా అర్హులు కాదో తెలుసుకునే పనిలో ఉన్నారు. రిటైర్మెంట్ వయసుకు చేరువలో ఉన్న వారికి ప్యాకేజీలు ఇవ్వడం, యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్చలు కొనసాగుతున్నాయి” అని వివరించారు. రామచంద్ర రెడ్డి మరింతగా మాట్లాడుతూ, “ప్రభుత్వం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోంది. ఈ మధ్యలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కొంత ఆలస్యం కావచ్చు, కానీ మంత్రివర్యులు కూడా ఉద్యోగాల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించారని నాకు తెలిపారు. మేము అబద్ధాలు చెప్పడం లేదు ు ప్రభుత్వం నిజాయితీతో సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తోంది” అని అన్నారు.“2000 మందికి సంబంధించిన జాబితా త్వరలో సిద్ధం కానుంది. ఎంతమంది మరణించారో, ఎంతమంది వయస్సు కారణంగా అర్హులు కాదో తేలిన తర్వాత, ఉద్యోగాలు ఇవ్వగలిగే వారిని గుర్తించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రులు చెప్పారని” రామచంద్ర రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, దాగుజీ రావు గోవిందు పెబ్బేటి నారాయణరెడ్డి “ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బహిరంగ సభలో ఇచ్చిన హామీకి రెండు నెలలు గడిచినా ఇంకా చర్యలు కనిపించడం లేదు. ఇప్పటికైనా మంత్రులు ఉద్యోగాల విషయంలో శ్రద్ధ చూపి పరిష్కారం దిశగా అడుగులు వేయాలని మేము కోరుతున్నాం” అని విజ్ఞప్తి చేశారు.జటప్రోల్ మాసు బాబా దర్గా వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో, సామరస్య వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. నిర్వాసితులు బాబా దీవెనలు తీసుకొని తమ సంకల్పం నెరవేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితులు పెబ్బేటి నారాయణరెడ్డి, తేజ రెడ్డి కె. దాగోజీ రావు, ఎస్. శ్రీనివాసులు, ఎం.డి. షబ్బీర్ అలీ, గోవిందు, మంచాలకట్ట బాలయ్య, ఉత్తరాయ గౌడ్, శ్రీనివాసులు, వెంకటంపల్లి నరసింహ, బెక్కెం కాంతయ్య, శేఖర్ సుధాకర్ రాఘవేంద్ర శెట్టి, కురుమయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిర్వాసితులు ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చి ఉద్యోగాల రూపంలో న్యాయం సాధించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని సంకల్పించారు.

## కెసిఆర్ పాలనే ప్రజలకు శ్రీరామ రక్ష



పెబ్బేరు అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి) :మండల పరిధిలోని సుగూర్ గ్రామానికి చెందిన రిటైర్మెంట్ ఉద్యోగి ఆంజనేయులు, మొగులమ్మ కుటుంబ సభ్యులు పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం దిశగా కష్ట పడి పనిచేయండి. పార్టీ కచ్చితంగా గుర్తించి సముచిత స్థానం కల్పిస్తారని హామీ ఇచ్చారు. అలాగే ఆంజనేయులు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలన చాలా అధ్వానంగా ఉందన్నారు. పాలనే తెలంగాణ కి వనపర్తికి నీళ్ల నిరంజనుడే పాలనే బాగుందని అన్నారు.కార్యక్రమం లో నాయకులు పెద్దింటి వెంకటేష్ మధు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ గోవిందు నాయుడు గ్రామ నాయకులు పర్వరం శ్రీనివాసులు హనుమన్న బెక్కెంరాముడు ఎర్రవాటి మధు జయరామ్ దశరథ భాస్కర్ పులేందర్ బాలరాజుగౌడ్తదితరులు పాల్గొన్నారు

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకుడు శ్రీవత్స కోటజి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాగర్కర్నూల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శ్రీవత్స కోట జిల్లా కు చేరుకున్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ బాదావత్ సంతోష్,అదనపు కలెక్టర్ దేవ సహాయం పుష్ప గుచ్ఛంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఎన్నికల విధానాన్ని స్థానిక సంస్థల ఎన్నికలపై తీసుకున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,జిల్లా అధికారులు ఉన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09ప్రజా జ్యోతి** కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మిద్దె కేశవులు( 37) గుండె పోటుతో గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కేశవులు 15 రోజుల క్రితం అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకుని బుధవారం హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి స్వగ్రామమైన పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపురం గ్రామానికి చేరుకోగా గురువారం వాంతులు చేసుకోవడంతో అంబులెన్స్ కు ఫోన్ చేసేలోపే తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సరిత, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కేశవులు మృతిపట్ల టీచర్స్, సిపిఎం, యూటీఎఫ్ సంఘం నాయకులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థుల వైద్య విద్య కలను సహకారం చేసిన ఘనత కేసీఆర్ దే..

**తెలంగాణ రాష్ట్రంలో జిల్లా కొక్క మెడికల్ కాలేజ్ ను నేను మంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించడం గర్వంగా ఉంది.**

**సామాన్యులకు సైతం చేరువైన ఎంబిబిఎస్ సీట్లు**

**అధికారం ఉన్నా లేకున్నా ప్రజాఅభిమానం మిన్న**

**నేడు కేసీఆర్ ను తలుచుకొని లబ్ధిదారులు లేదు**

**వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన ప్రియా ఏంజెల్ ను ప్రత్యేకంగా అభినందించిన మాజీ ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి..**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పేద, సామాన్య కుటుంబాల విద్యార్థులు వైద్య విద్య చదవాలన్న కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) దే" అని మాజీ ఆరోగ్యశాఖ మంత్రి డా. చర్ల కొల లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా ల వారీగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్థాపించాలన్న కేసీఆర్ దూరదృష్టితోనే, నేడు తెలంగాణలో వైద్య విద్య సామాన్యులకు చేరువైనదని ఆయన గర్వంగా పేర్కొన్నారు. "నేను ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఆమోదం పొందించడం నా జీవితంలో గర్వకారణం" అని తెలిపారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థిని ప్రియా ఏంజెల్ ను డా. లక్ష్మారెడ్డి స్వయంగా అభినందించారు. ఆ యువతికి భవిష్యత్తులో ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు. "అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాభిప్రాయం, ప్రజల ఆశీస్సులు మించినవి లేవు. నేడు ఆ ఫలితం రూపంలో ప్రియా ఏంజెల్ వంటి విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించడం మన అందరికీ గర్వకారణం" అని అన్నారు."వనపర్తి వంటి వెనుకబడిన జిల్లాలో మెడికల్ కాలేజ్ రావడం, స్థానిక విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు కలగడం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైంది. ఆ దూరదృష్టి తెలంగాణ ఆరోగ్య రంగానికి పునాది వేసింది" అని పేర్కొన్నారు."పేదలు, గ్రామీణ విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన కేసీఆర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది తెలంగాణ యువత సాధికారతకు నిదర్శనం."అని లక్ష్మా రెడ్డి అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన ప్రియా ఏంజెల్ ను డా. లక్ష్మారెడ్డి అభినందించారు. ఆ యువతి భవిష్యత్తులో ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాభిమానం, ప్రజల ఆశీస్సులు మించినవి లేవనీ నేడు ఆ ఫలితం రూపంలో ప్రియా నిలిచిందని అన్నారు. జహీరాబాద్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లో మెడికల్ సీట్లు సాధించిన 15 మందిలో ప్రియా ఏంజెల్ కూడా ఒకరు. 6వ తరగతి నుంచి కేసీఆర్ స్థాపించిన మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ లోనే చదివిన ప్రియా మెడికల్ సీటు సాధించడం మన అందరికీ గర్వకారణం అని అన్నారు. వనపర్తి వంటి వెనుకబడిన జిల్లాలో మెడికల్ కాలేజ్ రావడం, స్థానిక విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు కలగడం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైందని తెలిపారు.

# గర్భిణీలకు మాతృత్వ సంరక్షణ సేవలందించాలి

**-గర్భిణీల రవాణాకు 102,108 వాహనాలు వినియోగించాలి**

**-లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న.**




**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆదేశాలతో బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీలకు ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక మాతృత సంరక్షణ సేవలు అందించినట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని క్షేత్రస్థాయిలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు నమోదు చేసుకున్న ప్రతి గర్భిణీకి మాతృత సంరక్షణ సేవలు అందించడం తప్పనిసరని, మాతా శిశు మరణాలు అరికట్టుటలో అందరు తోడ్పాటు కావాలని సూచించారు.ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేటట్లు వారి కుటుంబ సభ్యులకు ప్రోత్సహించి ప్రసవాలు జరిగేటట్లు చూడాలని అన్నారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రత్యేకంగా స్త్రీ వైద్యుల నిపుణుల యొక్క సేవలు 24 గంటలు ఉన్నాయని,సాధారణ ప్రసవం కాకపోతే వెంటనే అత్యవసర సిజేరియన్ చేయుటకు అందుబాటు సేవలు ఉన్నాయని అన్నారు.పుట్టిన నవజాత శిశువులకు ప్రత్యేకంగా చిన్నపిల్లల నిపుణులు, ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉన్నాయని, వైద్యుల సేవలు వినియోగించుకోవాలని,గిరిజన తండాలు గ్రామాలనుండి ఆసుపత్రి కి వెళ్ళుటకు 102 లేదా 108 అంబులెన్స్ ఆరోగ్య సేవలు ప్రతి గర్భిణికి వినియోగించాలని ఆశా కార్యకర్తలకు ప్రత్యేకంగా సూచించాలని తెలిపారు.గ్రామాలు, గిరిజన తండాల నుండి వచ్చిన గర్భవతులకు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 27 మంది గర్భవతులకు సాధారణ,ల్యాబ్,ప్రత్యేక పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ మేఘనా రెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, దివ్య ,పర్యవేక్షకులు బాలమని, నర్సింగ్ ఆఫీసర్ స్వరూప, ఆరోగ్య కార్యకర్తలు సుమిత్ర బోజ్జమ్మ ,వరలక్ష్మి, అబ్దుల్ సలీం, గర్భవతులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం ల భద్రత కీలకం

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** ఎన్నికల ప్రక్రియలో ఈవిఎం ల భద్రత ఎంతో కీలకమని కలెక్టర్ బాధావర్ సంతోష్ అన్నారు. గురువారం ఈవీఎం లు భద్రపరిచిన గోదాం ను కలెక్టర్ విస్తృతంగా తనిఖీచేసి ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత ముఖ్యమని అన్నారు. గోదాం లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల పనితీరును, యాక్సెస్ కంట్రోల్ వ్యవస్థలను సమీక్షించి సాంకేతిక సిబ్బందితో మాట్లాడి యంత్రాల నిర్వహణ విధానం, రికార్డు నిర్వహణ,రోజువారీ పర్యవేక్షణ వివరాలను తెలుసుకున్నారు. ప్రతి నెలా ఈవీఎంలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేస్తున్నాయా అని నిర్ధారించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. గోదాంలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉండాలని సూచిస్తూ, గోదాంలో పనిచేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే సీసీ కెమెరా రికార్డులను సమీక్షిస్తూ ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని గోదాం లో అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు, విద్యుత్ సదుపాయాలు, రక్షణ గార్డుల విధుల అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగేందుకు భద్రతా చర్యలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి. హుస్సేన్, శివకృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు సర్వే చేసిన అడిషనల్ ఎస్పి వెంకటేశ్వర్లు



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ పట్టణంలో హైదరాబాద్ తరహాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు ఎక్కడెక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి అనే విషయం పై గురువారం జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐ అశోక్ రెడ్డి,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ కళ్యాణ్ తో కలిసి నాగర్ కర్నూల్ పట్టణం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ లో పురోగతి సాధించడానికి సిగ్నల్ ఏర్పాటు గురించి సర్వేను నిర్వహించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసే ప్రాంతాలను గుర్తించడం జరిగింది వాటిలో శ్రీపురం రోడ్, జిల్లా ఆసుపత్రి, బస్టాండ్, నాగనూల్ చౌరస్తా ఇతర ప్రాంతాలను ప్రాంతాలను గుర్తించి నట్లు తెలిపారు.

# బాదేపల్లి జడ్పీ హైస్కూల్ శతజయంతి ఉత్సవాలపై నీలి నీడలు

**జడ్చర్ల , అక్టోబర్ 9, ప్రజా జ్యోతి** మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి జడ్పీ హైస్కూల్ శతజయంతి ఉత్సవాలపై నీలి నీడలు నెలకొన్నాయి. ఈ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవంబర్ 27 నుండి 29 వరకు ఘనంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని పూర్వ విద్యార్థుల సంఘం స్థానిక నేతల పూర్తి సహకారంతో భారీగా సన్నాహాలు చేస్తోంది. ఈ ఉత్సవాల్లో ప్రముఖ విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, మాజీ ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాల్గొనాలని ప్రణాళికలు సిద్ధమయ్యాయి. అయితే, తాజాగా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా వేడుకలపై సందిగ్ధత నెలకొంది. గురువారం హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు వారాలపాటు వాయిదా వేయాలని ఆదేశించింది. దీంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియ నవంబర్ చివరి వారాల్లోనే ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు, స్థానిక విశ్లేషకులు అంచనా వేస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శతజయంతి వేడుకలు అదే సమయానికి జరగడం కష్టసాధ్యమవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. " పూర్వ విద్యార్థుల సంఘం నేతలంతా కలిసి చాలా నెలలుగా ఈ వేడుకల కోసం సన్నాహాలు చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి చరిత్ర, పాత గురువులు, విద్యార్థుల స్మృతులు అన్నీ ఈ కార్యక్రమంలో భాగం కావాల్సింది. కానీ ఎన్నికల షెడ్యూల్ అదే సమయంలో వస్తే, భద్రతా పరంగా, అధికారులు అందుబాటులో లేకపోవడంతో వేడుకలు సాఫీగా నిర్వహించడం కొద్దిగా ఇబ్బందికరమైన అంశంగా మారవచ్చునని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇక స్థానిక ప్రజలు, విద్యార్థులు కూడా పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదు. "శతజయంతి వేడుకలు వాయిదా వేసినా మంచిదేమో. ఎన్నికల వాతావరణంలో పాఠశాల ఉత్సవాలకు తగిన గౌరవం, శ్రద్ధ లభించకపోవచ్చు" అని కొందరు స్థానిక ప్రజలు భావిస్తున్నారు. అయితే, కొంతమంది పూర్వ విద్యార్థులు మాత్రం వేడుకలు ఎన్నికల మధ్యలోనైనా నిర్వహించాలి అని భావిస్తున్నారు. బాదేపల్లి జడ్పీ హైస్కూల్ చరిత్రలో 100వ సంవత్సరం ప్రాధాన్యం 1925లో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ జిల్లాలోనే అతి పురాతన ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి. ఎన్నో తరం విద్యార్థులు ఇక్కడి నుంచే ఉన్నత స్థానాలకు ఎదిగి, రాష్ట్రవ్యాప్తంగా తమ కీర్తిని నిలబెట్టారు. అందుకే శతజయంతి ఉత్సవాలు విద్యార్థుల్లో, ప్రజల్లో ప్రత్యేక ఉత్సాహం రేకెత్తించాయి, రేపు పూర్వ విద్యార్థుల సన్నాక సమావేశంలో శతజయంతి ఉత్సవాల విధివిధానాలు తెలిపోనున్నాయి. ఫోటోజి బాదేపల్లి జెడ్పీ హైస్కూల్ పాఠశాల




## దాదాపుగా దీపక్ రెడ్డి పేరు ఖరారు ?

**హైదరాబాద్ :** తెలంగాణాలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై అన్ని పార్టీలు గట్టిగా ఫోకస్ పెట్టాయి. అందుకు తగ్గట్టుగానే పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ముందే అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఈ ఎన్నికల వ్యూహం కోసం ప్రత్యేకంగా వార్ రూంనుర్పాటు చేసింది. దీని కేంద్రంగానే ప్రచారాన్ని మరింత పరుగులు పెట్టించనున్నారు.కాంగ్రెస్ కూడా బుధవారం రాత్రి తన అభ్యర్థిని ఫైనల్ చేసింది. గతంలో పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌ను బరిలోకి దింపుతున్నట్టు వెల్లడించింది. లోకల్‌గా పట్టున్న ఆయనైతే సీటు గెలవడం సులభం అవుతుందని ఎంత మంది పోటీలో ఉన్నా నవీన్ యాదవ్‌వైపు ముఖ్యమంత్రి, మిగతా పార్టీ నాయకులు నిలబడ్డారు. బీసీ నినాదంతో వెళ్తున్న కాంగ్రెస్ దీన్ని అస్త్రంగా మలుచుకోనుంది. ఇప్పుడు బీజేపీలో అభ్యర్థి ఎవరనే ఆసక్తి నెలకొంది. రేపటికల్లా అభ్యర్థిని ఫైనల్ చేయనున్నట్టు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ తెలంగాణ పార్టీ పగ్గాలు అందుకున్న రాంచంద్రరావు ఎదుర్కొంటున్న తొలి ఎన్నిక ఇదే కావడంతో, ఆయన వ్యూహాలు ఎలా ఉంటాయి, అభ్యర్థి ఎంపికలో ఏం చేస్తారనే చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థి ఎంపికకు ప్రత్యేక కమిటీ వేశారు. ధర్మారావు, పోతుగంటి రాములు, అంజనేయులు చాలా మంది పేర్లు పరిశీలించారు. వీళ్లు వివిధ మార్గాల్లో పార్టీ వర్గాలతో మాట్లాడారు. పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.దీనిపై సమగ్ర నివేదిక రాష్ట్ర అధ్యక్షుడికి ఇచ్చారు. వీరు పంపించిన పేర్లను పరిశీలించిన తర్వాత వారిలో షార్ట్ లిస్ట్ చేసి ముగ్గురు పేర్లను అధిష్ఠానానికి పంపిస్తారు. దీన్ని ఇవాళ రాష్ట్ర బీజేపీ కీలక నేతలు పరిశీలించి ఈ లిస్ట్‌ను ఢిల్లీ పంపిస్తారు. శుక్రవారం వాటిని పరిశీలించనున్న అధిష్ఠానం ఒకరి పేరును ఫైనల్ చేస్తుంది. కమిటీ పేర్కొన్న లిస్టులో చాలా పేర్లు ఉన్నప్పటికీ టాప్‌లో మాత్రం లంకల దీపక్ రెడ్డి, వీరపనేని పద్మ, కీర్తిరెడ్డి ఉన్నారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. వీరిలో దీపక్ రెడ్డి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

# సర్కారుకు డిపాజిట్ కిక్కు




**అదిలాబాద్ :** మద్యం దుకాణాలకు నూతన లైసెన్స్ ల కోసం ఆశావాహులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. దుకాణాలను దక్కించుకునేందుకు సిండికేట్ గా మారి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. లక్కీ డ్రా లో పాల్గొనాలంటే రూ 3 లక్ష లు డిడి చెల్లించాలి. డ్రాలో షాప్ దక్కకపోతే ఆ నగదు గోవింద. ఇంత డబ్బు ఒక్కరే కట్టలేక షాపు దక్కకపోతే ఆర్థికంగా నష్ట పోతామని భావిస్తున్న కొందరు గ్రూపులుగా ఏర్పడి టెండర్లు వేస్తున్నారు.లాటరీలో వైన్ షాప్ ఒకటి తగిలితే చాలు పరపతి పెంచుకోవచ్చని భావిస్తున్నారు. ఆ అవకాశం దక్కించుకోవ డానికి రాజకీయ నాయకుల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. యువకులు, మహిళలు, నేతలు, కాంట్రాక్టర్లు అనే తేడా లేకుండా మద్యం షాప్ టెండర్ల కోసం క్యూ కడుతున్నారు. జిల్లా కేంద్రంలో అధికారులు మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. దీనిపై విజ యక్రాంతి కథ నం.. జిల్లా వ్యాప్తంగా వైన్ షాప్ టెండర్ల ను దక్కించుకోవడానికి వ్యాపారులు సిండి కేట్లుగా మారి దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైన్ షాప్ టెండర్ల నోటిఫికేషన్ ను విడుదల చేయడంతో, అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి.వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు మరి కొంతమంది టెండర్లు దక్కించు కునేందుకు ఉవ్విళ్లూరు తున్నారు. కొందరు జాతకాల ఆధారంగా దరఖాస్తులు చేస్తున్నారు. పేరు, నక్షత్రం బట్టి ఉన్నవారిలో ఎవరి జాతకం బలంగా ఉందో వారి పేరిట అర్జీ చేస్తున్నవారు.జాతకం బాగుందనిపిస్తే ఆధార్కార్డు, బ్యాంకు పుస్తకాలు తీసు కుని పెట్టుబడి పెట్టకపోయినా ఆ పేరుతో దరఖాస్తు చేయడానికి కొందరు సిద్ధమయ్యారు. లీడర్ల నుంచి దిగువ స్థాయి దళారుల వరకు ప్రస్తుతం ఎత్తుకు పైఎ త్తులు వేస్తున్నారు. సాఫ్ట్వేర్ రంగంలోని ఎంప్లాయిస్ సైతం దుకాణాల కోసం పోటీపడుతున్నారు. దరఖాస్తులకు పరిమితి లేకపోవడంతో ఒక్కొక్కరు పదుల సంఖ్యలో టెండర్లకు అప్లికేషన్లు దాఖలు చేస్తున్నారు. ఏదేని ఒకటైనా తగలక పోతుందా, అనే ఆలోచనతో పోటీపడు తున్నారు. జిల్లాలో ప్రెజెంట్ మద్యం దుకాణాలపైనే చర్చోప చర్చలు సాగుతున్నా యి. మద్యం దుకాణాల లైసెన్స్ ల కోసం లక్కీ డ్రా రూ 3లక్షల పెద్ద మొత్తంలో ఉండడంతో వ్యాపారులు ముందస్తు వ్యూహం తో సిండికేట్లు ఏర్పడి దర ఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇక ఒక్కో గ్రూపు లో 5 నుంచి 20 మంది వరకు ఉం టున్నారు. రూ.3 లక్షలు జమ చేసి ఒక్కరి పేరుపై టెండర్ దాఖలు చేస్తున్నారు. పోతే రూ.3 లక్షలు, లక్కు కుదిరితే మాత్రం పంట పండినట్లేనని ఆశావహులు భావిస్తున్నారు. ఇక మరి కొందరు ఒక్క వైనాపుకే పరిమితం కాకుండా పలు షాపులకు దరఖాస్తులు చేస్తున్నారు. ఒక చోట కాకపోతే మరో చోట కలిసి వస్తుందనే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.మద్యం దుకాణాల టెండర్లకు గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు భారీగా పెరిగే అవకాశం ఉంది. కొత్త పాలసీతో పాటు, రిజర్వేషన్లు అనుకూలంగా రావ డంతో ఆయా వర్గాల వారు దరఖా స్తులు చేసుకునేందుకు మొగ్గ చూపుతున్నారు. జిల్లాలోని 88 మద్యం దుకాణాలకు సెప్టెంబర్ 26 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నారు. దరఖాస్తులకు ఈనెల 18తేదీ వరకు అవకాశం ఉంది. గడువు సమీపి స్తుండటంతో దరఖాస్తులు ఊపందు కోను న్నాయి. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మద్యం దుకాణాల టెండర్ ఎలా గైనా దక్కించుకోవాలని చాలా మంది వ్యాపారులు భావిస్తున్నారు. కొందరితో కలిసి సిండికేట్లు ఏర్పడుతున్నారు. వారిపేరు పైనే షాపు దక్కితే సరే, రాకపోయినా షాపు మాత్రం వదిలేది లేదని ఆశావహులు భావిస్తున్నారు. లక్కీ డ్రాలో ఎవరికి షాప్ దక్కినా నిర్వహణ మాత్రం తామే చేపట్టేలా పక్కా ప్రణాళికలతో ముందుకెళు _న్నట్లు తెలుస్తోంది. వైన్ నిర్వహణలో పెద్దగా అనుభవంలేని వారికి లక్కీ డ్రా దక్కితే అప్పటికప్పుడే వారికి గుడ్విల్ ఇచ్చి షాపును చేజిక్కిం చుకునేందుకోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పోతేపోని, వస్తే మనదే కదా అని ఆశావాహుల టాక్ వినబడుతుంది.